www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 2 డిసెంబర్ 2025

బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ ఎంపిడిఒలు

ప్రజాశక్తి - ఆలమూరు, రావులపాలెం

ఆలమూరు మండల సచివాలయ ఉద్యోగుల విభాగంలో డిప్యూటీ ఎంపిడిఒగా ఎస్.వీర్రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఇఒ అప్పాజీ, మండల పరిషత్ ఎఒ మెహర్‌ప్రకాష్, కార్యదర్శులు సాయిప్రసాద్, వేణి, వెంకటరెడ్డి, అయ్యన్న ఆయనకు అభినందనలు తెలిపారు. రావులపాలెం మండల సచివాలయ ఉద్యోగుల విభాగంలో డిప్యూటీ ఎంపిడిఒగా వి.అమర్నాథ్‌చౌదరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ ఎఒ మంగతాయారు, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. వీరిద్దరూ గ్రేడ్ -1 పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవల ప్రభుత్వం వీరికి డిప్యూటీ ఎంపిడిఒలుగా ఉద్యోగోన్నతిని కల్పించింది.

మాయమవుతున్న కొబ్బరి..!

తగ్గిపోతున్న కొబ్బరి పంట
కోనసీమ అందాలు కనుమరుగే

ప్రజాశక్తి - మామిడికుదురు

కోనసీమ అంటే గుర్తుకొచ్చే పంట కాలువలు, పచ్చని పంట పొలాలు, ఎత్తైన కొబ్బరి చెట్లు, ప్రకృతి ప్రేమికుల స్వర్గధామంగా బాసిల్లిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రమేపీ గత అందాలను కోల్పోతుంది. నిలకడ లేని కొబ్బరి దిగుబడులు, ధరలు.. ఉప్పునీటి ప్రభావంతో కొబ్బరి చెట్లు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఇంటి నిర్మాణానికి అడ్డుగా ఉన్న కొబ్బరి చెట్టును తొలగించుకోకోతే ఇంటి నమూనానే మార్చుకున్న దాఖలాలు కోకొల్లలు. కాని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. వేలాది ఎకరాల కొబ్బరి తోటలను లేఅవుట్లుగా మార్చేస్తున్నారు. కొడుకు కన్నా కొబ్బరి చెట్టును నమ్ముకోవడం నయం అన్న నానుడి నేడు కనుమరుగవుతుంది.

ధవళేశ్వరం వద్ద కాటన్ ఆనకట్ట నిర్మించిన అనంతరం నీటి సరఫరా క్రమబద్ధీకరణజరిగింది. ప్రధాన పంట కాలువలు జిల్లాలో కోనసీమ ప్రాంతం గుండా ప్రవహించడంతో నీటి లభ్యత పెరిగింది. అదేవిధంగా నీరు సమృద్ధిగా లభించడంతో రైతులు కొబ్బరి తోటల పెంపకంపై దృష్టి సారించారు. అంబాజీపేటలో 1954లో ఏర్పాటు చేసిన కొబ్బరి పరిశోధనా కేంద్రం స్థానికంగా కొబ్బరి తోటల పెంపకం దోహదం చేసింది. ఇది ఆర్థిక ప్రగతికే కాక జీవన విధానం మార్పునకు కొబ్బరి పంట కారణమైంది. గతంలో కొబ్బరి చెట్టు గృహ నిర్మాణానికి, కాలువలపై వంతెనలకు, వంట చెరకుగా ఉపయోగించేవి. కోనసీమ ప్రజల ఆహారంలో కొబ్బరికి ప్రధాన పాత్ర ఉండేది. కొబ్బరి అన్నం, చలిమిడి, వంటి టీపి వంటకాల తయారీలో విరివిగా ఉపయోగించేవారు. కొబ్బరి చెట్ల పెంపకంతో కోనసీమ ఆంధ్ర కేరళగా పేరుగాంచింది. కొబ్బరి చెట్ల ద్వారా ఈ ప్రాంత రైతులు కోట్లాది రూపాయలను ఆదాయాన్ని సమ కూర్చుకునే పరిస్థితి గతంలో ఉండేది. దింపు, వలుపు, వంటి కొబ్బరి ఆధారిత పనుల ద్వారా ఎంతో మంది

లే అవుట్ల కోసం కొబ్బరి తోటలు ధ్వంసం (ఫైల్ ఫొటో)

ఉప్పునీటి ప్రభావంతో చనిపోతున్న కొబ్బరి తోటలు (ఫైల్ ఫొటో)

శ్రామికులకు ఉపాధి లభించేది.

1996 వరకు కొనసాగిన ఈ పరిస్థితి అప్పట్లో సంభవించిన పెను తుపాను తరువాత తలకిందులైంది. అప్పట్లో లక్షల సంఖ్యలో కొబ్బరి చెట్లు నేలకొరిగాయి. కొబ్బరి చెట్లు పెంచేందుకు నాలుగేళ్లు పట్టింది. ఆ తుపాను రైతుల ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసింది. తరువాత నల్లితెగులుతో కొబ్బరి దిగుబడి మరింత తగ్గింది. వ్యాపారులు రేట్లు తగ్గించడం, దింపు, వలుపు రేట్లు పెరగడం, పెట్టుబడులు పెరగడం, సాగునీరు భారం కావడం వంటి కారణాలతో రైతులకు కష్టంగా మారింది.

కొబ్బరిని మింగిన ఆక్వా, లేవుట్లు

నీలి విప్లవం కారణంగా రొయ్యల పెంపకం లాభసాటిగా మారింది. తీరప్రాంత రైతులు కొబ్బరి తోటలను రొయ్యల చెరువులుగా మార్చేశారు. 2006లో జరిగిన ఏటిగట్ల అభివృద్ధి పనులకు అవసరమైన మట్టి కోసం కోనసీమ ప్రజలు తమ కొబ్బరి తోటలను అమ్మేసుకున్నారు. ఇటుక బట్టీలకు మట్టి అక్రమ తవ్వకాలతో లంక గ్రామాల్లో కొబ్బరి తోటలు కనుమరుగయ్యాయి. ప్రస్తుతం 216వ జాతీయ రహదారి బైపాస్ రోడ్డు, లేఅవుట్లు, ఇలా వివిధ రూపాలలో కొబ్బరి తోటలు కనుమరుగవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 50 వేల హెక్టార్లలో కొబ్బరి సాగు ఉండేది. కోనసీమలో 40 వేల హెక్టార్లలో కొబ్బరి తోటలు ఉండగా ప్రస్తుతం కోనసీమలో పదివేల హెక్టార్లలో కొబ్బరి తోటలు అంతరించినట్లు సమాచారం.

కొబ్బరితో 60 ఏళ్ల ఆదాయం

ఒక్కో కొబ్బరి చెట్టు నాటిన తరువాత 60 ఏళ్ల పాటు ఆదాయాన్నిస్తుంది. గతంలో ముదర చెట్లు నరికించిపోయే ముందుగానే మళ్లీ కొబ్బరి మొక్కలు పెంచేవారు. ప్రస్తుతం భూగర్భ జలాలు కలుషితం అవడం, నల్లి తెగులు, ఇతర కూలి రేట్లు పెరగడం, పెట్టుబడులు భారం కావడం వంటి కారణాలతో కొబ్బరి చెట్ల పెంపకంపై రైతులు ఆసక్తి చూపడం లేదు కోనసీమలో రైతు సొంతంగా కొబ్బరి నారు తయారు చేసుకునే పరిస్థితి గతంలో ఉండేది. ప్రస్తుతం కోనసీమలో దాదాపుగా ఈ పరిస్థితి కనుమరుగైంది. ఇదే పరిస్థితి కొనసాగితే మరో 10 ఏళ్లలో కోనసీమలో కొబ్బరి చెట్టు ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ధరలతో రైతులలో నిరుత్సాహం

కొబ్బరి ధరలో హెచ్చుతగ్గులతో రైతుల్లో నిరుత్సాహం వ్యక్తం అవుతుంది. కొడుకు కన్నా కొబ్బరి చెట్టు నయం అనుకున్న కోనసీమ రైతుకు కొన్నేళ్లుగా ధర నిరాశ కలిగిస్తుంది. అప్పుడప్పుడు పెరిగే రేట్లతో కాస్త ఊరట లభించినా, అంతలోనే పతనమైపోవడంతో ఉసూరుమనిపిస్తుంది. దీనికితోడు ఉత్తరాది రాష్ట్ర తదితర రాష్ట్రాల్లో కొబ్బరి సాగు పెరగడంతో ఇక్కడ నుంచి ఎగుమతులు తగ్గిపోయాయి. ధరలు తగ్గడం, పెట్టుబడులు భారంగా మారడం వంటివి పై రైతులకు నిరుత్సాహం కలిగిస్తుంది. అవసరమయ్యే కొబ్బరి ధరలను స్థిరీకరించడంలో ప్రభుత్వం కనీసం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

సురక్షితమైన తాగునీరు అందించేలా కృషి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాను స్వచ్ఛమైన తాగునీరు, స్వచ్ఛమైన శానిటేషన్ రంగాల్లో ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులకు హితవు పలికారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో తాగునీరు పారి శుధ్య మిషన్ సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న తాగునీరు, శానిటేషన్ మిషన్ కన్వర్జెన్సీ ద్వారా జిల్లా వాసులకు సురక్షితమైన తాగునీటిని అందించడంతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణకు పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. కన్వర్జెన్సీ విభాగంలో ఉన్న ప్రతి అధికారి ఆర్డబ్ల్యూఎస్ శాఖ పరంగా ఉన్న రిక్వైర్మెంట్లను ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు సమర్పించాలని ఆదేశించారు. తదుపరి ఆయా పనులకు సంబంధించి నిధులు మంజూరు కొరకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ సదుపాయాలను మెరుగుపరచడం, అలాగే ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమన్నారు. విభాగాల మధ్య సమన్వయం, పారదర్శకత, సమయపాలన, గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాలను బలోపేతం చేయడం ద్వారా కోనసీమ జిల్లా అభివృద్ధి దిశగా మరింత పురోగమించి ముందుకు సాగాలని ఆయన సూచించారు. జల్ జీవన్ మిషన్ కింద ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయి కనెక్షన్ అందిస్తూ పురోగతి, మరియు స్వచ్ఛ భారత్ మిషన్ కింద గ్రామాల పరిశుభ్రత, ఘన, ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ స్థితిని మెరుగుపరచాలన్నారు. నీటి వనరులను పరిరక్షించడం, వర్షపు నీటి సంరక్షణ భూగర్భ జలాల పునరుజ్జీవనం వంటి పనులకు నరేగా నిధులను ఉపయోగించు కోవడానికి వార్షిక కార్యాచరణ ప్రణాళికలను పరిశీలించి ఆమోదించడం జరుగుతుందన్నారు. తాగునీటి నాణ్యత పరీక్షలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, డిఎంహెచ్ఒ దుర్గారావు దొర, డ్వామా పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎవిఎస్.రాజన్, డిఇలు పద్మనాభం రవీంద్ర, రాంప్రసాద్ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - రాజోలు

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన చెక్కును బాధితులకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొల్లపల్లి అమూల్య సోమవారం అందజేశారు. మండలంలోని కాట్రేనిపాడు గ్రామానికు చెందిన బల్ల దుర్గాప్రసాద్ కుమార్తెకు ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం చేయించారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు ఆమె తండ్రి గొల్లపల్లి అమూల్య దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె సిఎం ఆర్ఎఫ్‌కు దరఖాస్తును రిఫర్ చేశారు. సిఎంఆర్ఎఫ్

చెక్‌ను అందజేస్తున్న గొల్లపల్లి అమూల్య

నుంచి విడుదలైన రూ.92,510 చెక్కును సోమవారం బాధితురాలి ఇంటికి వెళ్లి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయుకులు ఎ.పురుషోత్తం, బి.ఈశ్వరరాజు, ఎం.చినబాబురాజు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో మంత్రి సుభాష్ పర్యటన

ప్రజాశక్తి - రామచంద్రపురం

కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక అగస్త్యేశ్వర స్వామివారి ఆలయంలో నిర్మించిన రథశాలను మంత్రి ప్రారంభించారు. గత కొన్నేళ్లుగా రథం వర్షానికి తడవడంతో దాత శ్రీకాకోళ్లపు సూర్యనారాయణ రథశాలను నిర్మించారు. ఈ సందర్భంగా దాతను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ చెరుకుపల్లి గణేష్‌శర్మ, ఆలయ ఇఒ సిహెచ్.సత్యనారాయణ, ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ పాల్గొన్నారు. అనంతరం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు, యుక్త వయసు

పింఛన్‌ను అందజేస్తున్న మంత్రి సుభాష్

కలిగిన విద్యార్థులు సంక్రమిత వ్యాధుల పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.ప్రవీణ్, సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని 5, 6 వార్డుల్లో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, ఆయా వార్డు సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీలు

ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలో సోమవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. పిహెచ్‌సిల పరిధిలో జరిగిన అవగాహనా ర్యాలీలలో వైద్యులు, సిబ్బంది పాల్గొని ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

అమలాపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్స వం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండడం ద్వారా ఎయిడ్స్‌ను అడ్డుకట్ట వేయొచ్చని చెప్పారు. రక్త మార్పిడి సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒఎన్‌జిసి ప్రతినిధి జయేష్‌కుమార్, డాక్టర్ అనూష జనకల్యాణ్, విహారి, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మండలంలోని పాశర్లపూడి బాడవ హైస్కూల్‌లో హెచ్ఎం ఆర్‌విఎస్.రమాదేవి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూరుమేను శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **అల్లవరం** మండలంలోని బోడసకుర్రులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, ఎంఎల్‌పిహెచ్ రాపాక సౌమ్య, విలేజ్ హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, టిడిపి నాయకులు అరవ చంటి, ముత్యాల బాబి, రొక్కాల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ మొయిల గణపతి, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పిఎస్ఎస్‌డి.రత్నకుమారి ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ బి.అనంతరామకృష్ణ, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, హెల్త్ సూపర్‌వైజర్ ఎం. నానిబాబు, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **మండపేట** స్థానిక ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఉద్యోగులు డి.నాగలక్ష్మి, వై.త్రిశిల్ల, వైద్యులు బావన, శిరీషా, ప్రశాంతి, సంధ్య, పిఎంపి జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొల్లంరెడ్డి సత్యనారాయణ, సెక్రటరీ నాగేంద్ర, లయన్స్ డిసి కాళ్లబాబు, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డీ నాగేశ్వర రావు, ప్యానల్ లాయర్లు పాల్గొన్నారు. అలాగే కమ్యూనిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వై.లోకేష్, వైద్యులు ఎస్.నితీష్ కుమార్, నిఖిత, కుమార్, ఐసిటిసి కౌన్సిలర్ ఎం.దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మండలంలోని వెల్ల పిహెచ్‌సి వద్ద భీమాభాయ్ మహిళా మండలి ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వి.స్వాతిభవాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భీమా భాయ్ మహిళా మండలి కోఆర్డినేటర్ డి అర్జునరావు, సైకాలజీ కౌన్సిలర్, ఎస్.అనూష, డివిజనల్ సూపర్‌వైజర్ జి.కమల్‌శేషు, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

కిమ్స్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి - అమలాపురం

కిమ్స్ ఆసుపత్రిలో 3 రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను సోమవారం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమం విక్ సిత్ భారత్ ఎ 2047 దృష్టితో గ్రాంట్‌కు అనుగుణమైన పరిశో ధనా ప్రతిపాదనలు సిద్ధం చేయడంపై దృష్టి సారించింది. నీతి ఆయోగ్ ఆధ్వ ర్యంలోని ఎపి మెడ్టెక్ జోన్ ఎకోసిస్టమ్ నుంచి కలం ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ టెక్నాలజీ విశాఖపట్నం నుంచి ప్రముఖ నిపుణులు పాల్గొని ప్రధాన సేషన్లు నిర్వహించారు. ముఖ్య వక్తలుగా డాక్టర్ దిలీప్ చెకూరి, డాక్టర్ అర్జున్ తిమ్మయ్య, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ఎకె. మొయి నుద్దీన్, డాక్టర్ ఆర్ఎన్‌పి.తేజ ఆర్యమన్ యశస్వి ఫ్యాకల్టీకి పరిశోధన రూపకల్పన, గ్రాంట్ ప్రతి పాదనల తయారీ, బయోమెడికల్ డివైస్ ఇన్నోవేషన్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఛైర్మన్ కెవివి.సత్యనారాయణ రాజు, ఎండి రవివర్మ మాట్లాడారు. కిమ్స్‌ను పరిశోధనాత్మక వైద్య విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడం లో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న చైతన్యరాజు

రగ్బీలో మహాలక్ష్మికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - రామచంద్రపురం

నెల్లూరు జిల్లా పొదలకూరులో జరిగిన స్కూల్ గేమ్స్ రగ్బీ అండర్ 17 బాలికల రాష్ట్ర స్థాయి పోటీలో ద్రాక్షారామ జడ్‌పి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి టేకుముడి మహాలక్ష్మి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా సోమవారం జరిగిన అభినందన సభ జరిగింది. పాఠశాల హెచ్ఎం పేరిచర్ల శేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్న ప్రేమసాయి,

విజేతను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న సంతోష్ణి, స్టాండ్ బై ఎంపికైన వైష్ణవి (క్రికెట్), నవ్యరత్నంలను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వలన భవిష్యత్‌లో మంచి ఉద్యోగం లభిస్తుందని ఖాజా మొహిద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చక్కని శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఆని శ్రీనివాస్, ఉమా, క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణమూర్తి, ఖాజా, రత్నపద్మావతి, సీతమహాలక్ష్మి, రత్నకుమారి, రమణమూర్తి, జగదీష్, భవాని, బొడ్డు సూర్యనారాయణ మూర్తి, అమ్మానాచారి, లక్ష్మినారాయణ, ఉపాసన, సునీత, శ్రీగణేష్, జనార్ధన స్వామి, వీరభద్రరావు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న 'మంగం'కు సత్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు

కోనసీమ వత్తి కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంగం సత్యనారాయణ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్స్ యునివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సోమవారం స్థానిక కళాకారులు ఆయనను ఘనంగా సత్కరించారు. సంఘ గౌరవాధ్యక్షులు, సొసైటీ ఛైర్మన్ ఈలి శ్రీనివాసరావు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు అడబాల సత్యనారాయణ, బోనం చిన్నా, ఎస్.మణిమాల, నక్కా త్రిలోచనరావు, కుడిపూడి అర్జునరావు, ఎండి బాబ్జీ పాల్గొన్నారు.



సత్యనారాయణను సత్కరిస్తున్న సొసైటీ ఛైర్మన్

బైరి నరేష్ అరెస్టు అప్రజాస్వామికం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మూడ నమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షుడు బైరి నరేష్ అరెస్టును పలు ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో సోమవారం రాజ్యాంగ పరి రక్షణ సమితి అత్యవసర సమావేశం శరత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన వ్యక్తి స్వేచ్ఛను హరించే విధంగా పెళ్ళికి హాజరవ్వడానికి వెళ్లిన బైరి నరేష్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రజాస్వామ్యంలో మళ్ళీ ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.సుధీర్, కె.చినబాబు, టి.దుర్గబాబు, సాగర్ పాల్గొన్నారు.

ఊబలంకలో ఎంపిడిఒ పర్యటన

ప్రజాశక్తి - రావులపాలెం

మండలంలోని ఊబలంక గ్రామంలో ఎంపిడిఒ సిహెచ్. సుబ్రహ్మణ్యం సోమవారం పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. గ్రామంలో చెత్త కుప్పలను గుర్తించిన ఆయన పంచాయతీ అధికారులను రప్పించి చెత్తను తొలగించాలని ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం పింఛన్ల పంపిణీ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ విరేష్, కార్యదర్శి ఎవివిఎన్ఎం.శరభరాజు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న ఎంపిడిఒ

కార్టూ'నిజం'

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

జిల్లావ్యాప్తంగా సోమవారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆయా కార్యాక్రమాల్లో కలెక్టర్‌తోపాటు, పలువురు ఎంఎల్ఎలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

అమలాపురం పట్టణంలోని చైతన్య కళాశాల ప్రాంతంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.101 కోట్లు మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సాయినాథ్ జయచంద్ర గాంధీ, మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్. సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 19, 20, 21 వార్డుల్లో ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మండలంలోని వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్‌కుమారి కొత్తగా మంజూరైన వితంతు పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో పింఛన్‌ను అందజేస్తున్న ఎంఎల్ బండారు

ఆలమూరు మండలంలోని చొప్పెల్లలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, ఎంపిడిఒ ఎ.రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** మండలంలోని జి.వేమవరం, గుత్తెనదీవి గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తుల సాయి, సాగిరాజు సూరిబాబురాజు, నల్లా సుదర్శనరావు, చోడిశెట్టి బ్రహ్మానందం, లంకలపల్లి మునిరాజు, చిక్కాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక13వ వార్డులో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షులు కుక్కల రామారావు, పలివెల వెంకటేశ్వరరావు, వార్డు అధ్యక్షులు కుక్కల సత్యనారాయణ, గీసాల సత్తిబాబు, తాత నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరంలో పింఛన్‌ను అందజేస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

రామచంద్రపురంలో పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ సతీష్‌కుమారి

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం తగదని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్‌ఎస్‌లో వచ్చిన అర్జీదారులతో సామరస్యపూర్వకంగా మాట్లాడాలని అన్నారు. అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం లభించేలా కృషి చేయాలని ఆదేశించారు. మార్గదర్శకాలు పాటించడంలో ప్రదర్శన వరంగా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. లేనిపక్షంలో క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదు పరిష్కార అధికారి గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అథారిటీ స్వయంగా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని చెప్పారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్‌ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్ అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో నిర్వహిస్తు న్నామని తెలిపారు. ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. పిజిఆర్‌ఎస్ నుంచి మొత్తం 135 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.మాధవి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయభాస్కర్, డిఎల్‌డిఒ రాజేశ్వరరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది దుల ఆడిటింగ్ సక్రమంగా పూర్తి చేయాలని, సమస్య పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్

నేరాలు ఘోరాలు

ఏలేరు పంట కాలువలో మృతదేహం

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం వేలంక ఏలేరు పంట కాలువలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. అతని వయస్సు 35 నుంచి 40 ఏళ్ల ఉంటుందని,నీలం కలర్ షార్ట్ నిక్కరు ధరించాడని తెలిపారు. అతడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 9440796529, 8440904834, 9440796508 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - అలమూరు

మండలంలోని జొన్నాడ గౌతమి గోదావరి నది మధ్యలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఎస్ఐ జి.నరేష్ తెలిపిన వివరాల ప్రకారం..సుమారు 50 నుంచి 60 ఏళ్ల మధ్య లోపు వయసు గల వ్యక్తి గోదావరి నదిలోని ఇసుకలో మృతి చెందివున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందించారు. దీంతో సిబ్బందితో కలిసి మృతదేహాన్ని బయటకు తీశామన్నారు. మృతుడు తెల్ల బనియన్, నల్ల ప్యాంటు ధరించినట్లు తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

తాపీ పనులు చేసుకుని జీవించే కె.సూరంపాలెం గ్రామానికి చెందిన వాసంశెట్టి శివ సూర్యనారాయణ (24) సోమవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పి.నాయకంపల్లిలో ఒక డాబాపై పిట్టగోడ కట్టేందుకు ఐరన్ ఊచలను మేడ పైకి తెస్తే క్రమంలో ప్రమాదవశాత్తు ఇంటిపై ఉన్న 11 కెవి విద్యుత్ వైరు ఊచలకు తగిలి విద్యుత్ షాక్‌కు గురై చనిపోయినట్లు పుత్తుడు మేనమామ సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ నాగబాబు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి- రాజానగరం

రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ తీగలు దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం వారిని కోర్టుకు తరలించారు. దీనిపై ఎస్ఐ జివి సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు మండలంలో కానవరం శివారు కొప్పిశెట్టి వీరబాబు పామాయిల్ తోటలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్ చోరీకి గురైంది. ఈ మేరకు వీరబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. కొంతమూరు చెందిన షేక్ అక్బర్, పొడుగు వంశీ, బిక్కవోలు శివకుమార్, షేక్ మైనుద్దీన్, మాసినిగి దుర్గయ్య నిందితులుగా గుర్తించారు. వారిని అరెస్టు చేశారు. వీరి నుంచి ట్రాన్స్‌ఫార్మర్లలోని 35 కేజీల కాపర్ వైరును స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రెండు లక్షల ఉండని ఎస్ఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామన్నారు.

అంబేద్కర్ సర్కిల్‌గా నోటిఫై చేయాలని వినతి

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో చర్చ్ పేట సంత మార్కెట్ మధ్య ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న ప్రాంతాన్ని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సర్కిల్‌గా నోటిఫై చేయాలని, శివ సచివాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో అంబేద్కర్ స్టడీ సెంటర్ నిర్మాణం చేయడం కోసం నోటిఫై చేసి గెజిట్‌లో పబ్లిష్ చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణికి జువ్వల రాంబాబు నేతృత్వంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాంబాబు పెద్దలు, కెవిపిఎస్ దళిత ప్రజా సంఘాలు విజ్ఞప్తి మేరకు మంత్రి కందుల దుర్గేష్ కు వినతి పత్రాన్ని అందించామన్నారు. ఈ మేరకు డైమండ్ జూబ్లీ ఉత్సవాలు ముగింపు సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ స్టడీ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వల బి.రాజేశ్వరరావు, గ్రీష్మ కుమార్, గెడ్డం రవీంద్ర బాబు, అంబటి పుల్లారావు, టి ముత్యాల రావు, య.ప్రభాకర్, ఎం.రాజేష్, వి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంపై శ్రద్ధ చూపండి

ప్రజాశక్తి - కొవ్వూరు

పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించి విధిగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ రాణి సుస్మిత అధికారులకు సూచించారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో ఆమె పాల్గొని అర్జీలు స్వీకరించారు. మొత్తం ఏడు అర్జీలు అందినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ భూమి ఆక్రమణలు తొలగించాలని కొవ్వూరుకు చెందిన దండి మార్కణ్య రేషన్ కార్డులో తన కుమార్తె పేరు సరిచేయాలని వెల్లూరి ధనలక్ష్మి, పంచాయితీ రోడ్డు ఆక్రమణపై పురుషోత్తపల్లికి చెందిన కొండేపాటి గంగరాజు తదితరులు అర్జీలు ఇచ్చారన్నారు. వీటిని పరిశీలించి పరిష్కారానికి చూపాలని అధికారులను ఆదేశించారు.

ఐఎస్ఎన్.మూర్తికి సత్కారం

ప్రజాశక్తి - పెరవలి

ఖండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసే ఉద్యోగ విరమణ పొందిన ఇయనగడ సత్యనారాయణ మూర్తి(ఐఎస్ఎన్.మూర్తి)ని ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి సత్కరించారు. ఆయన ఉద్యోగ విరమణ సభ సోమవారం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రస్తుతం అమలు చేస్తున్న కొన్ని విధానాలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన అసెస్మెంట్ బుక్‌లో పరీక్షలు నిర్వహణ అశాస్త్రీయంగా ఉన్నాయన్నారు. వీటి విధానాన్ని మార్చాలని కోరారు. సీనియర్ ఉపాధ్యాయులు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. 34 ఏళ్లపాటు విద్యాబోధనలో సేవలు అందించిన సత్యనారాయణ మూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిలర్ పి.వెంకటేశ్వరరావు, ఎంఇఒ పశ్చిమ గోదావరి జిల్లా ఆడిట్ సభ్యులు రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి తారా కృష్ణ, మండల అధ్యక్షులు పి.నరేంద్రబాబు, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిలిచిన తొలకరి పనులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

దిత్వా తుపాను ప్రభావంతో తొలకరి పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపో యాయి. వరి కోతలకు వంటశాలలో దిగిన హార్వెస్టర్లు కోతలను నిలిపివేసి వరి చేలలో ఉండిపోయాయి. మరోవైపు నూర్పిడి పూర్తి చేసుకున్న రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై బరకాలు కప్పి భద్రపరుచుకున్నారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ధాన్యం కొనుగోలు, తూనికలు ఏగుమతులు నిలిచిపో యాయి. ఇక వ్యవసాయ కూలీలు పనులు లేకపోవడంతో ఇళ్లకే పరిమితం అయ్యారు.

పొలంలోనే నిలిచిపోయిన వరికోత యంత్రం

నాగేశ్వరరావును సత్కరిస్తున్న అధికారులు, సిబ్బంది

నాగేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

డిప్యూటీ ఎంపిడిఒగా ఉద్యోగోన్నతి పొందిన భీమనపల్లి పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శి పెట్టా నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డి.కృష్ణ అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సభను నిర్వహించారు. గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన కాలంలో నాగేశ్వరరావు అందించిన సేవలను పలువురు కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ ఎస్.రామకృష్ణ, కార్యాలయ ఎఒ భూపతిరాజు ఉదయ్‌కిష్ణ, పంచాయతీ కార్యదర్శులు ఆడబాల శ్రీరామచంద్రమూర్తి, బి.గోవిందరావు, డి.బాలబాలాజీ, ఎండి.మెహన్‌షా, ఆకుల సాయి గణేష్, దంగేటి శివప్రసాద్, సిహెచ్.ఎం.లక్ష్మి, ఎం. సుబ్రిదు, ఎస్.రాజకుమార్, కె.సాయికుమార్, ఉపాధి టిఎలు కె.బాలరాజు, దాను, కార్యాలయ సిబ్బంది పి.సాయిబాబు, ముర్తి, అవంతి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మండలంలోని గున్నేపల్లి అగ్రహా రంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు సోమవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం, స్మశాన వాటికలో నూతనంగా నిర్మించిన షెడ్డు, సిసి రోడ్లును ఆయన ప్రారంభించారు. అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు శంకుస్థాపన చేశారు. ప్రజారోగ్య సంరక్షణలో భాగంగా ఈ మందిరం ను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆనందరావు అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడ ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డిసిఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఎంపిపి ఛైర్‌పర్సన్ అధికారి జయవెంకటలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, ఉపసర్పంచ్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, దేవరపల్లి వీరేష్ కుమార్, మంద గెడ్డయ్య, మాడ మాధవి, పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న అయితాబత్తుల

అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

యలమంచిలి మండలం కొట్టుపాలెం వాస్తవ్యులు కోడవటి సూర్యప్రకాశ్‌రావు రామలక్ష్మి దంపతులు సోమవారం అప్పనపల్లి బాల బాలాజీ స్వామి అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.10,125 విరాళాన్ని అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణరాజు తెలిపారు. వారికి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

రమణయ్య సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పిఐ) మాజీ ఎంఎల్‌సి బివి.రమణయ్య అందించిన సేవలు ప్రశంసనీయమని జాతీయ అధ్యక్షులు డిబి.లోక్ అన్నారు. సోమవారం భీమనపల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కొంకి వెంకట బాబ్జి అధ్యక్షతన రమణయ్య వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా రమణయ్య చిత్రపటానికి లోక్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌సిగా ఆయన సాంఘిక సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి కోసం ఎనలేని సేవలు అందించారని అన్నారు. తొలుత వసతి గృహ ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి స్థానిక సర్పంచ్ పెయ్యల రాజకుమార్, లోక్, దళిత నాయకులు పెయ్యల పరశురాముడు, పెయ్యల శ్రీనివాసరావు, రేవు తిరుపతిరావు, వెంకట బాబ్జి, పి.చిట్టిబాబు, పి. దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గుర్రాల పరంజ్యోతి వర్ధంతి సభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రైతు కూలీ సంఘం నేత స్వర్గీయ గుర్రాల పరంజ్యోతి 20వ వర్ధంతి సభ సోమవారం జరిగింది. గుర్రాల పరంజ్యోతి స్మారక గ్రంథాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, రైతు-కూలీ సంఘం జిల్లా నాయకులు భీమ శంకరం, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ, ఆర్‌టిసి యునైటెడ్ వర్కర్స్ జాతీయ అధ్యక్షులు గాంధీ రాజు, కుటుంబ సభ్యులు దయమణి, రాహుల్, రేణుక, బీసీ సంఘం నాయకులు వాసంశెట్టి శ్యాం, దేలంపాలెం సర్పంచ్ యలమిల్లి సతీష్‌కుమార్ తదితరులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు చింతా రాజారెడ్డి, అంబటి కృష్ణ, జై భీమ్ సంక్షేమ సంఘం నాయకులు గుబ్బల శ్రీనివాస్, వెంటపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

విలేజ్ వెల్ఫేర్ ట్రస్ట్ సాయం

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మండలంలోని రామేశ్వరం విలేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రస్ట్ ద్వారా 100 మంది నిరుపేదలకు ఎస్ఐ దుర్గాశ్రీనివాస్ చేతుల మీదుగా సాయం అందించారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ నిరుపేదలకు 5 కేజీల బియ్యం, రూ.100 నగదు, నిత్యావసరాలను అందించారు. ట్రస్ట్ 13వ వార్షికోత్సవం సందర్భంగా దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ సభ్యుడు అల్లూరి మధురాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా ఉమామహేశ్వరరావు, బళ్ల విజయసారధి, మంగేన శ్రీనివాస్, పాటబల్ల సూరిబాబు పాల్గొన్నారు.

సరుకులు అందజేస్తున్న ఎస్ఐ దుర్గాశ్రీనివాస్

పర్యవేక్షణ వ్యవస్థలు బలోపేతం : జెసి

ప్రజాశక్తి - అమలాపురం

ధరల నియంత్రణలో పౌర సరఫరాలు, మార్కెటింగ్ శాఖల ధరల పర్యవేక్షణ, తూనికలు కొలతల శాఖ కొలతల ఖచ్చితత్వం పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేయాలని జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి ఆదేశించారు. సోమవారం రం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా ధరల నియంత్రణ కమిటీ సమావేశం జెసి అధ్యక్షతన జరిగింది. నిత్యవసరాలు కూరగాయలు ఉత్పత్తి సరఫరా, డిమాండ్, ధరలు, జిల్లాలో సాగయ్యే కూరగాయలు, దుంపలు వంటి పంటల ఉత్పత్తిపై ఉద్యాన శాఖ అధికారులతో సమీక్షించి ధరల నియంత్రణపై సంబంధిత శాఖల సమన్వయంతో వినియోగదారులకు సరసమైన గిట్టుబాటు ధరలకు తాజా ఉత్పత్తులను సరఫరా చేయాలని అన్నారు. కూరగాయలు, నిత్యావసరాల కొలతల ఖచ్చితత్వం పరిశీలించి, అవకతవకలపై కేసులు నమోదు చేయాలని తూనికలు కొలతల శాఖను ఆదేశించారు. ప్రజలకు తక్కువ ధరలకు సరుకులు అందేలా శాఖలు పూర్తి సమన్వయం వహించాలని ఆమె స్పష్టం చేశారు. ఔషధాలపై ధరల నియంత్రణపై పర్యవేక్షణ వ్యవస్థను పటిష్ట పర చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వి.ఉదయభాస్కర్, డిసిహెచ్ఎస్ కార్తీక్, మార్కెటింగ్ శాఖ ఎడి కె.విశాలాక్షి, జిల్లా పౌరసరఫరా ఫరాల మేనేజర్ పి.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, ఎస్టేట్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ నిశాంతి

బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక యర్రమిల్లివారివీధిలోని సకల కార్యసిద్ధి మరకత హనుమాన్ మందిర్ హనుమద్రత పూజ మహోత్సవాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ఆకెళ్ల పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో 3200 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆకొండి సింహాచలం సర్వీస్ ట్రస్ట్ ఛైర్మన్ ఆకొండి పవన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకొండి మహేష్‌కృష్ణ, ఆకొండి అంజి, ఆకొండి రవీంద్ర, దేవనభట్ల సాయిలక్ష్మి, దేవుపల్లి నాగమణి పాల్గొన్నారు.

సర్పంచ్ సతీష్‌రావుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని హసన్‌బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు చేస్తున్న అభివృద్ధి పనులకు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, రెవెన్యూ, ఆరోగ్య శాఖ, డ్వాక్రా మహిళలు ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. రైతు విభాగంలో రాష్ట్ర స్థాయి బాధ్యతలు స్వీకరించినందుకు సర్పంచ్‌ను అభినందించారు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సబ్బెళ్ల ప్రసాదరెడ్డి, వికాశ్‌ఓ, నరహరిశెట్టి సత్తిబాబు, వార్డు సభ్యులు చోడిశెట్టి పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంఎస్ఓ

ప్రజాశక్తి - అలమూరు

మండల సివిల్ సప్లయిస్ అధికారిగా బదుగు ప్రసన్నలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక తహశీల్దార్ కెజె.ప్రకాష్‌బాబుకు జాయినింగ్ ఆర్డర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సప్లై చేసే రైస్, నిత్యవసర సరుకులు సక్రమంగా అందించే చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. నిర్దేశ గడువు లోగా రేషన్ లబ్ధిదారులకు సరుకులు సరఫరాకు అందేందుకు కృషి చేస్తానన్నారు. ఆమెకు డిటి డి.మంగారావు, ఆర్ఐ రమణయ్య, వీఆర్‌ఓలు, రేషన్ డీలర్లు అభినందనలు తెలిపారు.

ఎంఎస్ఓ ప్రసన్నలక్ష్మి

కూటమి సర్కారుతోనే గ్రామాభివృద్ధి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తాళ్లపూడి

కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని మలకపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సిసి డ్రెయిన్, పెద్దేవంలో రూ.36లక్షలతో నిర్మించే సిసి డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. అలాగే నాలుగు కుటుంబాలకు మంజూరైన రూ.2,66,700 విలువ చేసే సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన అందించారు. ఆయన మాట్లాడుతూ అనుమతులు, నిధులు మంజూరు కావడంతో ఇటీవల పెద్దేవం గ్రామంలో డ్రెయినేజ్ కోసం రోడ్డు తవ్వి పనులు నిలిపివేశారని కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులను పిలిచి మాట్లాడారు. ఎంపిపి సమక్షంలో తీర్మానం చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మలకపల్లి సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమని రామకృష్ణ, ఎంపిపి ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వైస్ ఛైర్ పర్సన్ రేపాపల్లి మంగమణి, కూటమి నాయకులు, ఎంపిడిఒ వేణుగోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సూర్యచరణ్, ఎపిఒ రమాదేవి, కార్యదర్శి కామేశ్వర తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు వితంతువులకు మంత్రి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

భర్తలను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ముగ్గురు వితంతువులకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సాయాన్ని అందించారు. కె గంగవరం మండలం సత్యవాడ గ్రామానికి చెందిన సుంకర కనకలక్ష్మి, మచ్చ సూరమ్మ మచ్చ తులసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. స్థానిక కూటమి పార్టీ నాయకుల సూచన మేరకు వారికి రూ25 వేలను అందజేశారు. మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

పేరు మార్పు

పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన పళ్ల పద్మారావు తెలియజేయునది ఏమనగా మా కుమార్తె పేరు ఆధార్‌కార్డులో పళ్ల పావని అని పొరపాటుగా నమోదయింది కాని అసలు పేరు పళ్ల దివ్యపావని గమనించ వలసిందిగా కోరుచున్నాను.

పళ్ల పద్మారావు
డోర్‌నెం.4-16, గిట్లల బజ్జ వీధి, కట్టమూరు, పెద్దాపురం మండలం

డాక్యుమెంట్ పడిపోయింది

రేకాడ రామచంద్రరావు S/o అప్పనరావు D.no. 9-4, ఓడలరేవు, అల్లవరం మండలం,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ది.18-01-2025వ తేదీన తనఖా దస్తావేజు ప్రాయింటి రిజిస్టర్ చేసి నాకు ఇచ్చినారు. అందుకు సంబంధించిన అల్లవరం SRO లో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ పార్టీకట్టు దస్తావేజు నెం.591/2021కు కూడా ఇచ్చినారు.నరసు తనఖా దస్తావేజు ది.24-11-2025వ తేదీన నరసు దస్తావేజు ప్రాయింటుకొని రిజిస్టర్ చేయుటకుని అల్లవరం నుండి తుమ్మలపల్లి నా ఇంటికి వెళ్లే మార్గమధ్యంలో దస్తావేజు నిమిత్తం బయటకు తెచ్చిన ఒరిజినల్ పార్టీకట్టు దస్తావేజు మార్గమధ్యంలో జారి పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు అందజేయగలరు.

కంచే రోహిత్
S/o.లక్ష్మి ప్రసాద్, తుమ్మలపల్లి గ్రామం. అల్లవరం మండలం పిన్ కోడ్:533217 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్:9573019361

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు రాజమహేంద్రవరం

E.P.No.57/2024 in O.S.No.123/2017

Between:-
Sabbella Tulasidas Reddy
Sabbella Murali Krishna
Karri Rama Chandra Redy ...DHRS
And
Allada Mallikharjun S/o. Bhavani Prasad, Hindu, Aged 57years, D.No.2-58-1228, Real Estate Business, AVR Vihar, Plot No.505, Sambhu Nagar, Rajamahendravaram. ...JDR

పై నెంబరు E.P లో JDR అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా త్రిప్పి పంపి వేయుచున్నారు. కావున ది.12-12-2025సం॥రం తేదీ ఉదయం 10.30గం॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
M.ధర్మారెడ్డి
అడ్వకేట్, కాకినాడ
P.R.J.కృష్ణ
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
1-12-2025

నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా,అనపర్తి జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు

E.P.No.10/2023
O.S.No.161/2021

Between:-
వెలగల వెంకట రామకృష్ణారెడ్డి
...డిక్రీహోల్డర్(DHR)/ వాది
మరియు
పంపన శివ కుమార్
...జడ్జిమెంట్ డెబ్టార్/ప్రతివాది.

పంపన శివ కుమార్, S/o. రాము, హిందూ, వయస్సు 28 సం.రంలు, వ్యాపారం-వ్యవసాయం, డోర్ నెం. 1-131, మెట్టింటి ఇంటి దగ్గర, వెదురుపాక సావరం గ్రామం, రాయవరం మండలం, డా॥బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.
జడ్జిమెంట్ డెబ్టార్ / ప్రతివాది.

పై నెంబరు సెటిల్ E.P. పిటీషన్ నందు శ్రీ కోర్టు వారు జారీ చేసిన ఆర్డర్ 21 రూల్ 64 సెల్ నోటీసు నందు మీకు నోటీసు ఎన్నిమార్లు పంపినాను మీరు ఉద్దేశపూరకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుట పై కేసులో జడ్జిమెంట్ డెబ్టర్ (JD) ప్రతివాది. అయిన మీకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా శ్రీ కోర్టు వారు జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం సదరు పై సెల్ EP పిటీషన్ సెల్ నోటీసు నందు మీ వాజరు నిమిత్తము ది.19-12-2025 తేదీనకిట పై E.P. 10/2023 పిటీషన్ వాయిదా ఉన్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాను. కావున పై వాయిదా తేదీ ఉదయం ది.19-12-2025వ తేదీన మీరు ఉదయం 10.30గం॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారాగాని హాజరై ఈ పిటిషన్ నందు మీకు ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నట్లయిన తెలియజేసుకొనవలెను. సదరు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి)
సబ్బెళ్ళ సూరారెడ్డి
అడ్వకేట్
అనపర్తి, వెదురుపాక సావరం
ది.01-12-2025 సెల్.9989341249

పేరు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో పెద్దాపురం

I.P.No.10/2025

Between:-
గ్రంధి సురేష్ ...పిటిషనర్
మరియు
కొత్తసూర్యప్రకాష్ మరియు వగైరా ...రెస్పాండెంట్స్

R1.కొత్త సూర్య ప్రకాష్ S/o.వెంకటరావు, వయస్సు 50 సం.లు, హిందువు, కిరాణా వ్యాపారం, పల్లపు వీధి, జగ్గంపేట, కాకినాడ జిల్లా, పెద్దాపురం J.C.J.C.
R2.కుంచం హరినాథ్ గుప్త S/o.సూరకూరు, వయస్సు 50 సం.లు, హిందువు, వ్యాపారం, D.No.6-168/1, మెయిన్ రోడ్, జగ్గంపేట, కాకినాడ జిల్లా. పెద్దాపురం J.C.J.C.
R3. తోట అజయ్ కుమార్ S/o.శివనారాయణ, వయస్సు 38 సం.లు, హిందువు, ఉద్యోగి, D.No.49-54-16/2, B.S లేఅవుట్, 1వ లైన్, సీతమ్మధార, విశాఖపట్నం, విశాఖపట్నం J.C.J.C.
R4.మాదిరెడ్డి రామ చక్రం S/o.చంద్రరావు, వయస్సు 36 సం.లు, హిందువు, వ్యాపారం, D.No.4-124, కట్టమూరు, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా, పెద్దాపురం J.C.J.C.
R5.చెరకు శ్రీను S/o.తెలియదు, వయస్సు 45 సం.లు, హిందువు, పాల వ్యాపారం, చిన ఏలూరు, ప్రత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు J.C.J.
R6.నలాడి సునీత W/o.లేట్ దాను, వయస్సు 45 సం.లు, హిందువు, గృహిణి, S.C.పేట, జగ్గంపేట, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా. పెద్దాపురం జె.సి.జె.సి.
R7.అఫీషియల్ రిసీవర్, అఫీషియల్ రిసీవర్ కార్యాలయం, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంపౌండ్, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం J.C.J.C.C కాకినాడ జిల్లా

పై నంబరు పిటిషన్ ది03-12-2025 వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయియుండి. పై పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు నందు ది03-12-2025 ఉదయం 10-30 గంటల నుండి మీరు స్వయంగా గాని మీ న్యాయవాదిగాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయిన వాదనలు తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం)
M.K.మొహియుద్దీన్
పెద్దాపురం అడ్వకేట్, పెద్దాపురం
ది.15-10-2025

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

I.P.No.12/2025

Between:-
నిమ్మల సీతామహాలక్ష్మి భర్త ఫణి, 38సం॥లు, గృహిణి, డోర్‌నెం.2-113, ఉప్పలూరు, ఉండిమండలం, ప॥గో॥జిల్లా.
మరియు
1. మద్దిపూడి వెంకట్రావు తండ్రి లేటు పెద్దరాజు, 59సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం.3-6-8, మిరపకాయల వారి వీధి, పెద్దాపురం, కాకినాడజిల్లా.
2. మద్దిపూడి రమ్య @ అంజి రమ్య భర్త జగదీష్, 28సం॥లు, గృహిణి, D/o. మద్దిపూడి వెంకట్రావు, డోర్‌నెం.3-6-8, మిరపకాయల వారి వీధి, పెద్దాపురం, కాకినాడజిల్లా.
3. అంజి యార్ద్ తండ్రి జగదీష్, 2సం॥లు మైనరుగాను తల్లి మద్దిపూడి @ అంజి రమ్య భర్త జగదీష్, 28సం॥లు, గృహిణి, డోర్‌నెం.3-6-8, మిరపకాయల వారి వీధి, పెద్దాపురం, కాకినాడజిల్లా.
4. అఫీషియల్ రిసీవర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

పిటీషను దాఖలు చేసిన ప్రకటన

పై నెంబరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంట్‌ను Insolvent గా డిక్లేర్ చేయమనియు, ది.7-7-2025 తేదీగల దస్తావేజు నెం.2683/2025 గల 2,3 రెస్పాండెంట్లు పేరున 1వ రెస్పాండెంట్ వ్రాయించి ఇచ్చిన దస్తావేజును Fraudent దస్తావేజుగా డిక్లేరు చేయమని కోరుతూ దాఖలు చేసిన పై నెంబరు పిటీషను పై ఎవరికైనా ఆక్షేపణలు అభ్యంతరాలు ఉన్నయెడల ది.15-12-2025 తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం గం॥10.30ని॥లకు హాజరై తెలియచేసుకొని కోవలెను. లేనియెడల ఎవరికి ఏవిధమైన ఆక్షేపణలు లేవని తీర్మానించబడును.

సాదే నరసింహారావు
అడ్వకేట్, రామారావుపేట
పెద్దాపురం పెద్దాపురం
1-12-2025 సెల్.9885084194

ప్రకటన
మహారాజశ్రీ ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 12/2023, M.P. 89/2018
O.P. 29/2011

Between:
M/s. శ్రీ ధనలక్ష్మి మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, కాకినాడ, (ప్రొప్రయిటర్ పై ఇట్సి జనరల్ మేనేజర్ & ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ పసుమర్తి వీర వెంకట చెట్టి, S/o. అప్పారావు (లేటు) ...DHR
మరియు
శ్రీ తటవర్తి అయ్యన్నదొర & 10 మంది ఇతరులు ...JDRs

To:
1. తటవర్తి అయ్యన్నదొర, S/o. లేటు దేవి వెంకన్న దొర, 51 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, (ప్రస్తుతం కాకినాడ జిల్లా. -1వ JDR
2. తటవర్తి నరసింహ వరహాలు, S/o. లేటు దేవి వెంకన్న దొర, 39 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, (ప్రస్తుతం కాకినాడ జిల్లా. -9వ JDR
3. తటవర్తి చిట్టిబాబు, S/o. లేటు దేవి వెంకన్న దొర, 48 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, (ప్రస్తుతం కాకినాడ జిల్లా. -10వ JDR

పై నెంబరు E.P. 12/2023 లో JDR లు అయిన మీ ముగ్గురికి అనగా 1వ JDR, 9వ JDR, 10వ JDR లకు DHR గారు ఎన్నిమార్లు నోటీసు జీలాను కల్పినాగా మీ ముగ్గురు అందుకోకుండా త్రిప్పి పంపించిపిటి చున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారంగా ఈ ప్రకటన మూలముగా మీ ముగ్గురికి తెలియజేయునది ఏమనగా, ది. 08-12-2025వ తేదీన మీరు ముగ్గురు న్యాయవాది కృతముగా గాని, స్వయముగా గాని, పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 నిమిషములకు హాజరుగా ఉండవలయును. లేని యెడల మీ ముగ్గురిని ఎక్స్‌పార్టీ చేసి, మీ పరోక్షమున దావాను తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కొత్తకోట సత్య సూర్యనారాయణ
అడ్వకేట్, కిర్లంపూడి
సెల్: 7013500599, 9059929277